## ప్రధానోపాధ్యాయుడి ఒక రోజు వేతనం నిలిపివేత

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12 : నర్సాపూర్(జీ) మండలంలోని సాయినగర్ తండా ప్రాథమిక పాఠశాలను సోమవారం తెరవకపోవడంపై అధికారులు సీరియస్ అయ్యారు. మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల విచారణ నివేదిక ఆధారంగా ఆ పాఠశాల హెచ్ఎం జీ భూమేష్ ఒక రోజు వేతనం నిలిపి వేస్తున్నట్లు డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

GST 5% వర్తించును

91827 77676, 91827 77679

91827 77671, 91827 77677

# సర్కారోళ్లే న్యాయం చేయాలి

- ఉచిత బస్ ప్రయాణంతో ఉపాధి కోల్పోయాం
- టాటా ఏస్, ఆటో, జీప్ డ్రైవర్ల ఆవేదన
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు.. రాస్తారోకోలు

కడెం/దస్తురాబాద్/కాసిపేట/జన్నారం, డిసెంబర్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయామని, తమకు న్యాయం చేయాలని ఆటో డ్రైవర్లు కోరారు. ఈ మేరకు మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. కడెం మండల కేంద్రంలోని నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారిపై యూనియన్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయా ణం కల్పించడం వల్ల ఆటో, ఇతర ప్రైవేట్ వాహనదారులంతా ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగన్న, పర్షి, జాకీర్, మౌళి, కాశీపాక శ్రీనివాస్, నగేశ్, అనోక్, పంజాల శ్రీనివాస్, రాజేందర్, గంగాధర్, వాజీద్, చంద్రయ్య, లచ్చన్న, జునైద్, జైపాల్, జాడి లచ్చన్న, రాజు, సెగ్గం శ్రీనివాస్, రాజన్న, శైలేందర్, హాజీఖాన్ ఉన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్ మండల కేంద్రంలో టాటా ఏస్,ఆటో యూనియాన్ నాయకులు,డ్రైవర్లు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ఆటోలు నడిపి పొట్ట పోసుకుంటున్నామని, ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం కల్పించడం వల్ల ఉపాధి కోల్పోయి ఫైనాన్స్ కిస్తీలు కట్టే పరిస్థితి లేకుండా పోతుందని మండిపడుతున్నారు. ఈ రంగంపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. టాటా ఏస్, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



కాసిపేట : సోమగూడెంలో ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు



దస్తురాబాద్ : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టాటా ఏస్, ఆటో డ్రైవర్లు

**కాసిపేటలో..**

సోమగూడెం చౌరస్తాలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఆందోళన చేపట్టారు. మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డామని, ఆటో డ్రైవర్లకు ప్రతి నెలా రూ.15000 జీతం, రిటైర్ట్ ఆటో డ్రైవర్లకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమగూడెం ఆటో డ్రైవర్లు, ఆటో ఓనర్లు పాల్గొన్నారు.

**జన్నారంలో బంద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారంలో ఆటో,టాటా ఏసీ, జీప్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఎక్కడా ప్రైవేట్ వాహనాలు నడిపించలేదు. ఆటో యూనియన్ అధ్యక్షుడు నసీరొద్దీన్ మాట్లాడుతూ మహిళకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం వల్ల తమకు గిరాకీ పడిపోయిందని, మా కుటుంబాల పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఆటోలు కొన్నామని, నెలవారీ కిస్తీలు కట్టలేక, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక అవస్థలు పడుతున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీప్ యూనియన్ అధ్యక్షుడు షేక్ బాబా, మొగిళి, ప్రభుదాస్, శంకర్, రాజన్న, చాంద్‌పాషా, లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

**ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్**

ఆదిలాబాద్‌రూరల్/బోథ్, డిసెంబర్ 12 : మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం ఆదిలాబాద్, బోథ్ ఆర్టీసీ బస్టాండ్‌లను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినులకు మండల, జిల్లాకేంద్రాలకు బస్‌లో ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 81 వేల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. గుర్తింపుకార్డు చూపించినా.. చూపించకున్నా ప్రయాణానికి అనుమతించాలని,రద్దీ ఎక్కువగా ఉంటే మరో బస్సు కేటాయించాలని అధికారులకు సూచించారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మాకు సీట్లు దొరకడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట ఆదిలాబాద్ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రవీణ్, డిపో మేనేజర్ కల్పన, అధికారులు విశ్వనాథ్, శ్రీకర్, బోథ్ కంట్రోలర్ జీ రాజేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ సుభాష్‌చందర్, సర్పంచ్ సురేందర్‌యాదవ్, వీడీసీ చైర్మన్ జీ గంగాధర్, పసుల చంటి తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్**

బోథ్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లి మెనూ ప్రకారం భోజనం వండి పెడుతున్నారా.. లేదా .. అని అడిగి తెలుసుకున్నారు. బిల్లులు రావడం లేదని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పదో తరగతి సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బోర్డుపై మ్యాథ్స్‌కు సంబంధించి త్రికోణమితి.. ఈక్వేషన్స్ రాసి పూర్తి చేయాలని విద్యార్థులకు సూచించారు. 10 జీపీ సాధించే విధంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఆదిలాబాద్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## దుష్ప్రచారం చేస్తే ఊరుకోం

ఎదులాపురం, డిసెంబర్12 : స్వలాభం కోసం కాంగ్రెస్‌లో చేరిన బాలురి గోవర్ధన్ రెడ్డి.. మాజీ మంత్రి జోగు రామన్నపై దుష్ప్రచారం చేస్తున్నాడని, ఇప్పటికైనా తీరు మార్చుకోకుంటే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గంగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ మంజూరు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న బాలూరి గోవర్ధన్‌రెడ్డి.. ప్రస్తుతం పార్టీ మారగానే అభివృద్ధిపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని చెప్పారు. నాయకులు బుట్టి శివకుమార్, ధమ్మపాల్, మహాకల్ అజయ్ ఉన్నారు.

# డంప్‌యార్డుకు నాలుగెకరాలు

- పోచంపాడ్ శివారులో కేటాయిస్తూ ప్రొసీడింగ్
- త్వరలో ఏర్పాటుకు సన్నాహాలు
- తీరనున్న అండాళమ్మకాలనీ వాసుల తిప్పలు



అండాళమ్మ కాలనీలోని డంప్‌యార్డు

మంచిర్యాల టౌన్, డిసెంబర్ 12: మంచిర్యాల మున్సిపాలిటీని ఏళ్లుగా పీడిస్తున్న డంప్‌యార్డు సమస్యకు పరిష్కారం లభిస్తున్నది. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిని ఆనుకుని ఉన్న హాజీపూర్ మండలం పోచంపాడ్ గ్రామశివారులో నాలుగెకరాల స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ బాదావత్ సంతోష్ అక్టోబర్‌లో ప్రొసీడింగ్స్ జారీ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు అధికారులు ఈ విషయాన్ని పక్కకు పెట్టారు. తాజాగా పోచంపాడ్ గ్రామంలోని సర్వే నంబర్-94లో మున్సిపాలిటీకి డంప్‌యార్డు కోసం కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకునే దిశగా అధికారులు సమాయత్తమయ్యారు. డంప్‌యార్డు పోచంపాడ్‌కు తరలిపోతే ఇక అండాళమ్మకాలనీ, గ్రీన్‌సిటీ, రంగంపేట ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఇప్పటివరకు అండాళమ్మకాలనీలో ఉన్న డంప్‌యార్డుతో అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. కాగా.. అండాళమ్మకాలనీలో డంప్ యార్డుతో తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, నివాసాలకు దగ్గరగా ఉండడంతో దాని నుంచే వెదజల్లే దుర్వాసనతో రోగాలు వస్తున్నాయని.. పలుమార్లు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆందోళనలు చేశారు. ఈ ఏడాది జూలైలో డంప్‌యార్డుకు వెళ్లే మున్సిపల్ వాహనాలను అడ్డుకున్నారు. సమస్య తీవ్ర రూపం దాల్చడంతో విషయాన్ని అదనపు కలెక్టర్ రాహుల్, అప్పటి ఎమ్మెల్యే దివాకర్‌రావు సీరియస్‌గా తీసుకున్నారు. డంప్‌యార్డుకు ఎలాగైనా స్థలాన్ని కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి డంప్‌యార్డు సమస్యను తీసుకువెళ్లారు. దీంతో హాజీపూర్ మండలం పోచంపాడ్ గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలంలో నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. త్వరలోనే డంప్‌యార్డు సమస్యకు పరిష్కారం లభించనుంది. మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవార్డు అండాళమ్మ కాలనీలో 20 ఏళ్లక్రితం డంప్‌యార్డు ఏర్పాటుచేశారు. దీని నుంచి తీవ్ర దుర్వాసన రావడం, రాత్రి వేళల్లో నిప్పంటుకుని పొగలు రావడంలాంటి అంశాలతో చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పలువురు అనారోగ్యం బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. దీంతోపాటు డంప్‌యార్డుకు దగ్గరగా కొత్తగా నివాస ప్రాంతాలు ఏర్పడటం, అండాళమ్మ కాలనీ కూడా విస్తరించడం లాంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డంప్‌యార్డును ఇక్కడినుంచి తరలించాలన్న డిమాండ్ చాలా రోజులనుంచి ఏర్పడింది. గడిచిన ఏడాదిగా ఈ డిమాండ్ మరింతగా బలపడింది. గత జూలైలో వారం పాటు అండాళమ్మ కాలనీ నివాసితులు ఆందోళన ఉధృతం చేశారు. చెత్త బండ్లను అడ్డుకోవడం, డంప్‌యార్డులోనే కుటుంబాలతో సహా వచ్చి కూర్చోవడం, అధికారులను నిలదీయడంవంటివి చోటుచేసుకున్నాయి. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ అండాళమ్మ కాలనీ వాసులలో కొందరిని సంప్రదించి వారిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాహుల్ వద్దకు తీసుకువెళ్లారు. అక్కడకు చేరుకున్న అండాళమ్మ కాలనీ నివాసితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరో రెండు నెలల్లో ఎట్టి పరిస్థితుల్లోనైనా మరో ప్రాంతానికి డంప్‌యార్డును వేరే ప్రాంతానికి మారుస్తామని హామీ ఇచ్చారు. కాగా.. ప్రస్తుతానికి మంచిర్యాల మున్సిపాలిటీ నుంచి రోజుకి 45 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. 60 వాహనాల్లో చెత్తను వార్డుల్లోనుంచి డంప్ యార్డుకు తరలిస్తున్నారు.